RNI No. TELTEL/2023/85185

# తెలంగాణ గవాక్షం

సమస్త సమాచార వీక్షణం

సాయంకాలం దినపత్రిక

Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com

సంపుటి: 2 ║ సంచిక : 228 ║ ఆదివారం ║ 05-01-2025 ║ పేజీలు : 8 ║ వెల : రూ.3



## చెరిపితే చెరిగేది కాదు చరిత్ర

2లో

# పోలవరం ప్రాజెక్టుపై అధ్యయనం!



## భద్రాద్రి టెంపుల్‌పై ప్రభావం పడుతుందా?



- ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం
- బనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు
- అవసరమైతే గోదావరి బోర్డుకు ఫిర్యాదు
- ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

**గవాక్షం, హైదరాబాద్ :** పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని

మిగతా 2వ పేజీలో...

# రైతుకు భరోసా!




### వ్యవసాయ భూములకే ఆర్థికసాయం

- 2వేలు పెంచుతూ ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం
- భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా...
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం
- వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ
- జనవరి 26 నుంచి పథకాల అమలు
- మీడియాకు వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్



**గవాక్షం, హైదరాబాద్ :** తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహా యించారు. రాళ్లు,రప్పలు, కొం డలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్త-వుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి

మిగతా 3వ పేజీలో...



## చైనాలో కొత్త వైరస్!

- అప్రమత్తమైన తెలంగాణ
- ప్రజలకు పలు సూచనలు

3లో



## మహా కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయం

- భక్తులకు దర్శన ఏర్పాట్లు
- టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు

3లో



## నకిలీ సర్టిఫికెట్‌తో సర్కారు నౌకరీ!

2లో

# సేవా సంస్థలకు సంపూర్ణ సహకారం

- విద్య, వైద్య రంగాల్లో ప్రజా ప్రభుత్వం విశేష కృషి
- మహావీర్ అంతర్జాతీయ సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి



**గవాక్షం, హైదరాబాద్ :** కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా సేవలు అందిస్తున్న సామాజిక సంస్థలకు ప్రజా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన శంషాబాద్ రోడ్ లోని సిటాడెల్ కన్వెన్షన్ లో 30వ ఇంటర్నేషనల్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సామాజిక పరివర్తన కోసం ఎటువంటి లాభాపేక్ష లేకుండా మహావీర్ జైన్ సంస్థ పనిచేయడం అభినందనీయం అన్నారు. చిన్నారులు, మహిళల సాధికారికత కోసం, వైద్య సహకారం అవసరమైన వారికి మహావీర్ సంస్థ ఉచితంగా సేవలు అందించడానికి అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం కూడా విద్యార్థులు, మహిళలు, వైద్య రంగాల్లో విశిష్ట కృషి చేస్తుందని

మిగతా 2వ పేజీలో...

# కనీస ధర పలికేలా చూడండి!

- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల డిమాండ్
- ఆయిల్‌పామ్ రేట్లపై కేంద్రమంత్రికి విజ్ఞప్తి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్రానికి వినతి



**గవాక్షం, హైదరాబాద్ :** పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధర అందేలా చూడాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. ఆయిల్‌పామ్ టన్ను గెల రేటు పెరిగేలా చర్యలు చేపట్టాలని కేంద్రానికి సూచించారు. వ్యవసాయరంగంలో సంస్కరణలపై రాష్ట్రాల నుంచి సలహాలు, సూచనలు ఆహ్వానిస్తూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ మీటింగులో రాష్ట్ర మంత్రి తుమ్మల కేంద్రానికి పలు సూచనలు చేశారు. ' కేంద్రం మద్దత-ుతో రాష్ట్రంలో ఈ సారి ఎన్నడూ లేనంతగా 53617 మెట్రిక్ టన్నుల సోయా సేకరణ చేయగలిగాం. ఆయిల్ పామ్

మిగతా 2వ పేజీలో...



## విజన్ 2047 లక్ష్యంతో రాష్ట్ర అభివృద్ధికి కార్యాచరణ

3లో

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి
- ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సింపోసియం

# ఎప్పటికప్పుడు ఉద్యోగాలు!

- ఖాళీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడి
- ముగిసిన ఫైర్ డ్రైవర్ల శిక్షణ, పాసింగ్ అవుట్ పరేడ్



**గవాక్షం, హైదరాబాద్ :** ఖాళీగా ఉన్న ప్రభుత్వోద్యోగాలను ఎప్పటికప్పుడు భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రంగారెడ్డి జిల్లా వట్టి నాగులపల్లిలోని 'టీజీ ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్'లో శనివారం జరిగిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్ల పాసింగ్ అవుట్ పరేడ్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'గత పదేళ్లుగా నిలిచిపోయిన ఉద్యోగాల భర్తీని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తిరిగి పట్టాలెక్కించింది. భర్తీ ప్రక్రియలో ఏర్పడిన న్యాయపరమైన ఇబ్బందులను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ నియామక పత్రాలను అందజేస్తున్నాం. ఈ విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంది. హోంశాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు' అని పేర్కొన్నారు. 'అగ్నిమాపక శాఖా సిబ్బంది సేవలు అభినందనీయం. ముఖ్యంగా ఖమ్మంలో వరదలు తలెత్తినప్పుడు వీరు

మిగతా 2వ పేజీలో...

# ఊరూరా చెప్పండి!



- జాతీయ రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- స్కూళ్లలో ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కులు ఏర్పాటు చేయాలి
- విద్యార్థులతో ర్యాలీలు, ముగ్గుల పోటీలు నిర్వహించాలి
- జిల్లాల్లో ప్రమాద ప్రాంతాలను తక్షణమే గుర్తించాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం

**గవాక్షం, హైదరాబాద్ :** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు లో భాగంగా తెలంగాణ లో గ్రామగ్రామాన రహదారి భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. నిన్నటి నుండి ప్రారంభమైన రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి 31 వరకు జరగనుండడంతో జిల్లాల్లో చేసే

మిగతా 3వ పేజీలో...

RNI No. TELTEL/2023/85185

తెలంగాణ గవాక్షం

సమస్త సమాచార వీక్షణం సాయంకాలం దినపత్రిక

Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com

# మునిగాల పద్మ మెమోరియల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

**పోటీలు ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల**



**గవాక్షం, నర్సంపేట :**

నర్సంపేట పట్టణంలో మునిగాల పద్మ మెమోరియల్ మెగా క్రికెట్ టోర్నమెంట్ 2025 సీజన్ 1 సంబంధించి 24 జట్టులు పాల్గొంటున్న క్రికెట్ టోర్నమెంట్ ఆటలను టాస్ వేసి ఈరోజు ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగల వెంకట్ రెడ్డి ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్ క్రికెట్ క్రీడల నిర్వాహకులు పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి సర్వపురం మాజీ సర్పంచ్ గడ్డం శ్రీనివాస్ శీలం భాను ప్రసాద్ మునిగల రాజు రెడ్డి న్యాయవాది పుట్టపాక రవి, మల్లికార్జున్ కొంకీస ముఖేష్, విగ్నేష్ యువ యూత్ సభ్యులు సర్వపురం నర్సంపేట పట్టణం క్రీడాకారులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్లు గోశాలకు దానా బస్తాల వితరణ

**గవాక్షం, గణపురం :**

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు గోశాల గోమాతలకు భూపాలపల్లికి చెందిన తిప్పర్తి సురేష్ కుమార్ రెడ్డి నివేదిత దంపతులు దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మొదట గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గో శాల గోమాత లకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.




## సావిత్రిబాయి పూలే.. మహానుభావురాలు

**పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం వి.సరిత**

**గవాక్షం, తొర్రూరు :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3, 2025 రోజున సావిత్రి భాయి పూల్ జయంతి పురస్కరించుకొని జనవరి 3 మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన సందర్భం గా మండలంలోని అంబేద్కర్ కాలనీ ప్రజా పరిషత్ పాఠశాల లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు వి.సరిత సావిత్రిభాయ్ పూలే చిత్రపటానికి పులమాలాతో అలంకరించారు అనంతరం వారు మాట్లాడుతూ స్త్రీల విద్య కోసం పోరాటం చేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని, ఆమెను స్ఫూర్తిగా తీసుకొని బాలికలంతా విద్యలో ప్రథమ స్థానంలో ఉండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయులు సునీత, సంధ్య, ప్రవీణ్ కుమార్, శిరీష, యమునా, సతీషు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డీఓ ఉషారాణికి శుభాకాంక్షలు

**గవాక్షం, నర్సంపేట ప్రతినిధి :**

నర్సంపేట ఆర్డీఓ ఉషారాణి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీఓ నాయకులు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఉషారాణి మాట్లాడుతూ నూతన సంవత్సరం లో కొత్త ఉత్సాహం తో టీఎన్జీఓ ఉద్యోగులు కష్టపడి పని చేసి ప్రజల మెప్పుపొంది ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధ్యకులు కదారి సురేష్ రెడ్డి, కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జాయింట్ సెక్రేటరీ లక్ష్మణ్,యాకుబ్ పాషా, పబ్లిక్ సెక్రటరీ కుసుమ శివ, ఈసి మెంబర్ మీనా, అరుణ, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

https://www.facebook.com/gawaksham

+919849444181, +918686666222



# నకిలీ సర్టిఫికెట్‌తో సర్కారు నౌకరీ!

- **ఎల్‌హెచ్‌పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ ఆరోపణ**
- **బాధ్యురాలిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**
- **ఉద్యోగినిపై హన్మకొండ కలెక్టర్‌కు ఫిర్యాదు**

**గవాక్షం, హన్మకొండ :**

నకిలీ కులం సర్టిఫికెట్‌తో ఓ మహిళ ప్రభుత్వం ఉద్యోగం చేస్తున్నట్లు ఎల్‌హెచ్ పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్ ఆరోపించారు. ఈ మేరకు సదరు ఉద్యోగినిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హన్మకొండ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ లంబాడ కులం పేరుతో దొంగ సర్టిఫికెట్లు సృష్టించి గోపు స్వర్ణలత ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారని పేర్కొన్నారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన గోపు బాలశౌర్ రెడ్డి 1963లో కడవెండి చర్చిలో గోపు సుశీలను వివాహం చేసుకున్నారు. వారికి హేమలత, స్వర్ణలత ఇద్దరు కూతుళ్లు. కడవెండి గ్రామంలో పుట్టారు. సుశీల వ్యక్తిగత కారణాలతో కూతుళ్లు చిన్న వయస్సులో ఉన్నపుడే తీసుకొని కాజీపేటకు వచ్చి ఫాతిమానగర్‌లో కిరాయి ఇంట్లో ఉంటోంది. ఆయాగా పనిచేసేది. కూతురు స్వర్ణలతను రఘునాథ్‌పల్లి మండలంలోని సెయింట్ అలఫోన్సిస్ స్కూల్‌లో 2వ తరగతి నుండి 5వ తరగతి వరకు రెసిడెన్షియల్ స్కూల్ లో చదివించింది. అప్పుడు స్కూల్ రికార్డ్స్ లో తండ్రి పేరు బాలషోర్ రెడ్డి అని పుట్టిన తేది 13.3.1971 అని ఉన్నది. గోపు సుశీల కొంత కాలం తరువాత భూక్యా అంకుష్ ఉన్న వీధిలో ఇల్లు కిరాయికి తీసుకొని ఉంటూ అంకుష్ కుటుంబం తో స్నేహం గా ఉన్నారు. గోపు స్వర్ణలత రఘునాథ్ పల్లి స్కూల్ నుండి వచ్చి ఫాతిమా గర్ల్స్ హై స్కూల్ లో 6తరగతి లో చేరింది. అప్పుడు తండ్రి పేరు గోపు బాలశౌర్ రెడ్డి కాకుండా భూక్యా అంకుష్ అని తప్పుగా నమోదు చేయించింది. అప్పుడే స్వర్ణలత పేరు మీద రెవెన్యూ అధికారుల నుండి ఎస్టీ సర్టిఫికెట్ తీసుకోవడమే రిజర్వేషన్ ఫలాలను పొందుతూ వచ్చింది. ఈ విషయం భూక్య అంకుష్ కుటుంబానికి తెలియకుండా వారితో స్నేహంగా ఉన్నారు. 2009లో ఆంధ్రప్రదేశ్ నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య (ప్రస్తుతం తెలంగాణ నూనె గింజల ఉత్పత్తి దారుల సహకార సమాఖ్య )లో స్వర్ణలత ఎస్టీ మహిళ రిజర్వేషన్ కోటాలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం పొందినది. ప్రస్తుతం స్వర్ణలత డిప్యూటీ మేనేజర్ గా హైదరాబాద్‌లో పనిచేస్తోంది. ఈ విషయం తెలిసిన వెంటనే భూక్య అంకుష్ భార్య యమున, జాతీయ ఎస్టీ కమిషన్‌కు, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లకు 2023లో ఫిర్యాదు చేసింది. జాతీయ ఎస్టీ కమిషన్ స్పందించి వెంటనే విచారణ చేసి 15 రోజులలో నివేదిక పంపాలని 19 ఏప్రిల్ 2023లో హన్మకొండ కలెక్టర్‌ను ఆదేశించారు. కానీ, రెండు సంవత్సరాల నుండి విచారణ చేయకుండా కాలయాపన చేస్తున్నారు. తాజాగా, ఈ విషయంపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్యకు ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు లావుడియా శ్రీనివాస్ నాయక్. నువ్వు నా బతుకు సురేష్ నాయక్. గోవింద నాయక్ పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టుపై అధ్యయనం!

మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపైనా ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు,



కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉన్నతాధి కారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఐఐటీ హైదరా బాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు.

# సేవా సంస్థలకు సంపూర్ణ సహకారం

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడానికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికైనా ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అందులో భాగంగా మొదటి సంవత్సరం 19 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇప్పటికే స్వయం సహాయక సంఘాలకు అందించినట్లు తెలిపారు. ఇలా ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకు పోతున్నట్టు తెలిపారు. ఉచితంగా నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాది 5వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచాము అన్నారు. పది లక్షల వరకు నిరుపేదలు రూపాయి కూడా చెల్లించకుండా ఉచితంగా వైద్య సహాయం అందిస్తున్నట్టు వివరించారు. దేశ రాజధాని ఢిల్లీలో విపరీతమైన కాలుష్యం మూలంగా నివాసానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆ పరిస్థితులు హైదరాబాదులో తలెత్తకుండా క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా హైదరాబాదును అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. హైదరాబాదును కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతున్నామని, ఇందులో భాగంగా కాలుష్య కారకమైన పరిశ్రమలను హైదరాబాద్ నగరం నుంచి



ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలిస్తున్నామని తెలిపారు. హైదరాబాదు నగర అభివృద్ధికి పదివేల కోట్లు బడ్జెట్లో కేటాయించాము అన్నారు. రాష్ట్రంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తీసుకురాబోతుందని వివరించారు. మాది పీపుల్స్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని అన్నారు.



# చెరిపితే చెరిగేది కాదు చరిత్ర

- **తెలంగాణతల్లి రూపం ప్రజల్లో పదిలం**
- **మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెల్లడి**
- **జూలురు పుస్తకం ఆవిష్కరణ**

**గవాక్షం, హైదరాబాద్ :**

తెలంగాణ అస్తిత్వ ప్రతీకగా ప్రజల హృదయాలలో స్వచ్ఛందంగా ప్రతిష్ఠించుకున్న తెలంగాణ తల్లి రూపాన్ని ఎవ్వరూ చెరిపేయలేరని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. తెలంగాణ తల్లి రూపాన్ని స్వరాష్ట్ర ఉద్యమంలోనే రూపొందించబడిందని ఆయన చెప్పారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో శనివారం సాయంత్రం తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువరించిన "అందరికీ అమ్మ" అన్న పుస్తకాన్ని కేసీఆర్ ఆవిష్కరిం చారు. తెలంగాణ తల్లి రూపాన్ని గుండెల్లో దాచుకుని స్వరాష్ట్ర ఉద్యమం మహోగ్రంగా సాగిందన్నారు. తెలంగాణ తల్లి రూపం రాష్ట్ర సాధన ఉద్యమ ప్రతి అడుగులో, ప్రతి మలుపులో దారిచూపిన తల్లి రూపంగా నిలిచిందన్నారు. స్వరాష్ట్రంలో కూడా సాంస్కృతిక ఉద్యమం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ తల్లులు ఎత్తిన బోనాలలో, బతుకమ్మలలో కోట్లాది మంది తల్లులు పాల్గొన్న వంటావార్పుల్లో సబ్బండ వర్ణాలు చేసిన ఉద్యమాల్లో గడప గడపకు తెలంగాణ తల్లి భావోద్వేగ రూపం ప్రతిష్ఠించబడిందని కేసీఆర్ చెప్పారు. చరిత్రను ఎవ్వరు చెరిపేయలేరని, చరిత్ర చెరిపితే చెరిగేది కాదని, చరిత్రే పాఠం చెబుతుందన్నారు. ఈ పుస్తకావిష్కరణలో తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సునీత, శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ పాల్గొన్నారు.

# ఎప్పటికప్పుడు ఉద్యోగాలు!

మొదటిపేజీ తరువాయి..



కీలకంగా వ్యవహరించారు. ఎక్కడ విపత్తు తలెత్తినా మేమున్నామంటూ రంగంలోకి దిగి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారు. అన్నగా.. పెద్దన్నగా నిలుస్తున్నారు' అని ప్రశంసించారు. ' ఏడాది వ్యవధిలోనే అగ్నిమాపక శాఖకు సంబంధించిన విభాగాల్లో 878 మందిని రిక్రూట్ చేశాం. రాబో యే రోజుల్లో ఈ శాఖను మరింత బలోపేతం చేస్తాం. అగ్నిమాపక శాఖ సిబ్బందిపై గురుతర బాధ్యత ఉంది. విపత్తులు తలెత్తినప్పుడు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందుండాలి' అని సూచించారు. '4 నెలల కఠోర శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్లకు అభినందనలు ఉద్యోగాల్లో చేరిన తర్వాత నీతి, నిజాయితీగా వ్యవహరించాలి. మీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి. ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలి' అని సూచించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ దయానంద్, హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, ఫైర్ డీజీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కనీస ధర పలికేలా చూడండి!




మొదటిపేజీ తరువాయి..

విస్తరణలో దేశంలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉన్నది. ఇప్పటికే లక్ష హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగులోకి వచ్చింది. రానున్న 5 సంవత్సరాలలో దీనికి అదనంగా 4 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ సాగులోకి తీసుకురావడానికి ప్రణాళిక చేశాం. రాష్ట్ర పామాయిల్ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు టన్ను పామాయిల్ గెల కనీస మద్దతు ధర రూ. 20వేలు ఉండేటట్లు చూడాలని, ఇప్పుడున్న సుంకం పెంచి రైతులకు మేలు కలిగించాలి. అంతేకాక పసుపు, మిర్చి పంటలకు కూడా కనీస మద్దతు ధర ప్రకటించే విషయాన్ని కేంద్రం పరిశీలించాలి. నాసిరకాల విత్తనసాగుతో పంటనష్టపోయిన రైతులకు సదరు కంపెనీలు నష్టపరిహారం చెల్లించేవిధంగా విత్తనచట్టంలో సవరణలు చేయాలి. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో పచ్చిరొట్ట ఎరువు విత్తనాలను సబ్సిడీ ధరకు అందిస్తున్నాం. పచ్చిరొట్ట ఎరువులను మరింతగా ప్రోత్సహించడానికి కేంద్రం ఆర్థిక సహాయం అందించాలి...' అని మంత్రి తుమ్మల కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

https://www.instagram.com/gavaksham

https://twitter.com/gawaksham

https://www.facebook.com/gawaksham

RNI No. TELTEL/2023/85185
తెలంగాణ గవాక్షం
సమస్త సమాచార వీక్షణం
సాయంకాలం దినపత్రిక

# యూటీఎఫ్ డైరీ ఉపాధ్యాయులకు దిక్సూచీ

**ఎంపీడీవో జి.కిషన్ నాయక్**

**గవాక్షం, రాయపర్తి :**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో, విద్యారంగం పరిరక్షణలో టీఎస్ యుటిఎఫ్ ఎంతో కృషి చేస్తుందని రాయపర్తి ఎంపీడీవో కిషన్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆయన కార్యాలయంలో టిఎస్ యుటిఎఫ్ డైరీ,2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీ ఉపాధ్యాయులకు ఎంతో దిక్సూచిగా ఉంటుందని, అనే అంశాలతో డైరీని చక్కగా రూపొందించారని అన్నారు. విద్యారంగం పరిరక్షణకు , విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని అన్నారు. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని విద్యార్థులకు మెరుగైన విద్యాభ్యాసాన్ని అందించి మంచి




పౌరులు గా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి వెంకటేశ్వర్ రావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్,పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్,ప్రవీణ్,కమల్ తదితరులు పాల్గొన్నారు.

# విజన్ 2047 లక్ష్యంతో రాష్ట్ర అభివృద్ధికి కార్యాచరణ

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి
- ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలో సింపోసియం

**గవాక్షం, హైదరాబాద్ :**



విజన్ 2047 లక్ష్యంతో రాష్ట్ర అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికతో అధికారులు ముందుకు సాగాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో జరిగిన " ఎన్విజన్ తెలంగాణ 2047 " సింపోజియంలో చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం అధికారులు సామాజిక బాధ్యతతో కృషి చేయాలని అన్నారు. ఏ శాఖలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. శాఖల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని అమలు చేయాలని అందుకు శాఖల వారీగా రోడ్ మ్యాప్ లను సిద్ధం చేసుకోవాలని చిన్నారెడ్డి సూచించారు. ముఖ్యంగా విద్య, వైద్యం, నీటిపారుదల, విద్యుత్, వ్యవసాయం, ఉద్యోగాల భర్తీపై ప్రత్యేక దృష్టిని సాధించాలని చిన్నారెడ్డి అన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ శశాంక గోయల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, వైద్య శాఖ నిపుణులు డాక్టర్ గంగాధర్, సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ హెడ్ కెప్టెన్ లింగాల పాండురంగారెడ్డి, ఆర్థిక నిపుణులు జి ఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మహా కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయం

- భక్తులకు దర్శన ఏర్పాట్లు
- టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు

**గవాక్షం, స్టేట్‌బ్యూరో :**

ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ (అలహాబాద్ )లో జరుగనున్న మహాకుంభ మేళలో సెక్టార్ 6 లో వాసుకి ఆలయం ప్రక్కన శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఛైర్మెన్ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. జనవరి 13, 2025 నుంచి ఫిబ్రవరి 26, 2025 వరకు మహాకుంభ మేళ జరుగనున్న నేపథ్యంలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేసేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. రామచంద్ర పుష్కరిణి వద్ద మీడియాతో శనివారం ఛైర్మెన్ మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాగ్ రాజ్ లో ఉత్తరాధి భక్తులు శ్రీవారిని దర్శించుకునేలా శ్రీవారి నమూనా ఆలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. తిరమల తరహాలో శ్రీవారి కల్యాణోత్సవాలు, చక్రస్నానం తదితర కైంకర్యాలు చేపడుతారని ఛైర్మెన్ తెలిపారు. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్, పుష్ప అలంకరణలు చేపట్టాలని సూచించామన్నారు. మహాకుంభ మేళకు సంబంధించి ప్రధాన రోజులలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండడంతో ముందస్తుగా కార్యాచరణ సిద్ధం చేశారన్నారు. మహాకుంభ మేళకు టిటిడి అధికారులు సమిష్టిగా ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఎస్వీబీసీ ద్వారా ఎప్పటికప్పుడు ప్రత్యక్ష ప్రసారాలు అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు.




# బోరుకు మోటార్ బిగింపు

**గవాక్షం, రాయపర్తి :**


రాయపర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బోర్‌కు మోటారు బిగించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఆశ్రఫ్ పాషా, పార్టీ కార్యాలయ కార్యదర్శి ఉబ్బని సింహాద్రి పాల్గొన్నారు.

# చైనాలో కొత్త వైరస్!

- అప్రమత్తమైన తెలంగాణ
- ప్రజలకు పలు సూచనలు

**గవాక్షం, హైదరాబాద్:**

చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు



దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

**వ్యాప్తి ఇలా**

దగ్గు, తుమ్ము వల్ల వెలువడే తుంపర్లు. వైరస్ బారిన పడిన వ్యక్తులతో సన్నిహితంగా మెలగడం, కరచాలనం, తాకడం వంటి చర్యలు. వైరస్ వ్యాపించిన ప్రాంతాలను తాకిన తర్వాత నోరు, ముక్కు, కళ్లను తాకడం వల్ల వైరస్ వ్యాప్తి చెందుతుంది.

**నివారణ ఇలా**

చిన్నపాటి ముందుజాగ్రత్త చర్యలతో ఈ వైరస్ దరిచేరకుండా చూసుకోవచ్చు. సబ్బుతో 20 సెకండ్ల పాటు తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని తాకకుండా చూసుకోవాలి వైరస్ బారినపడిన వ్యక్తులకు దూరం పాటించాలి. తరచూ తాకాల్సి వచ్చే పరిసరాలను శుభ్రం చేసుకోవాలి వైరస్ బారినపడినవారు దగ్గు, తుమ్ము వచ్చేప్పుడు నోరు, ముక్కును కవర్ చేసుకోవాలి. ఆ తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి. ఆ వ్యక్తులు తమ వస్తువులను ఇతరులతో పంచుకోకుండా చూసుకోవాలి. లక్షణాలు కనిపిస్తున్నప్పుడు నలుగురిలోకి వెళ్లడం కంటే ఇంట్లో రెస్ట్ తీసుకుంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. దానివల్ల వ్యాప్తికి అడ్డుకట్ట వేయవచ్చని చెప్తున్నారు.

# అభివృద్ధి చేయలేకనే బీజేపీ మత రాజకీయాలు

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారి రవికుమార్**

**గవాక్షం, నర్సంపేట ప్రతినిధి :**

అభివృద్ధి చేయలేకనే బీజేపీ మత రాజకీయాలకు పాల్పడుతున్నదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారి రవికుమార్ ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంకనే అభివృద్ధి పైన దృష్టి పెట్టకుండా దేశంలో ప్రజా విచ్చిన్న ఉన్మాదకర పరిస్థితిలో వచ్చాయని దేశంలో రోజురోజుకు ఆర్థిక వ్యవస్థ దిగజారిపోతుందని ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గుతుందని నిరుద్యోగం పెరుగుతుందని హత్యలు అత్యాచారాలు పెరుగుతున్నాయని వీటిని ప్రజలు ప్రశ్నించకుండా ప్రజల్ని దారి మళ్ళించడానికి మత ఉన్మాద రాజకీయాలు చేస్తుందని ఈ దేశంలో గిరిజనురాలైన ద్రౌపది ముర్ము ని రాష్ట్రపతి చేసాము అని చెప్పుకుంటున్న బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా గిరిజనుల పైన జరుగుతున్న దాడులను అరికట్టకపోవడం ఆ ప్రభుత్వ నికి గిరిజనుల పైన ఇంత చిత్తశుద్ధి




ఉందో స్పష్టంగా కనబడుతుందని ప్రజలకు మతము అనే రంగును పులిమి దేశంలో అడవు లను ధ్వంసం చేస్తున్నారని ప్రభుత్వ సంపదను ప్రైవేటు కార్పోరేట్లకు దానం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం దేశ పర్యటనలో ఉండే ప్రధానమంత్రి మోడీకి దేశంలో రెండు సంవత్సరాలుగా మణిపూర్ లో జరుగుతున్న మంటలు కనబడతలేవా అని కనీసం ఒక్కసారి కూడా మణిపూర్ రాష్ట్రం కు వెళ్లి అక్కడ తెగల మధ్య జరుగుతున్న దాడులను నిర్మూలించకపోవడం అక్కడి ముఖ్యమంత్రి రెండు సంవత్సరాల తర్వాత కొన్ని వందల ప్రాణాలు కోల్పోయిన తర్వాత క్షమాపణలు చెప్పి సర్ది చెప్పుకోవడానికి పరిమితం అయిందని, నిత్యం హిందూ నామస్మరణ చేసే బిజెపి ప్రభుత్వం దేశంలో నష్టపోతున్నది 90% మంది హిందూ ప్రజలేనని ఆ ప్రజల్లో రైతులు మహిళలు నిరుద్యోగులు కార్మికులు ఉన్నారని నిజంగానే బిజెపి ప్రభుత్వానికి హిందువుల మీద ప్రేమ ఉంటే తక్షణమే యువకులు రెండు కోట్ల ఉద్యోగాలు, కార్మికులకు కనీస వేతనం, రైతులకు ఎంఎస్పీ చట్టాన్ని, మహిళలకి మహిళా రక్షణ చట్టాలను, పటిష్టంగా అమలు చేయడంలో మాత్రం విఫలమైందని సిపిఎం పార్టీ నిత్యము వీటి పైన ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తూనే ఉందని భవిష్యత్తులో కూడా బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలని తిప్పికొట్టేందుకు భవిష్యత్తు కార్యచరణని సిపిఎం పార్టీ రూపొందిస్తుందని దేశంలో ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రత్యామ్నాయ పోరాటాలను సిపిఎం పార్టీ ఎంచుకోబోతుందని , నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతుందని ఆయన ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బందు సాయిలు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెన్నూరి రమేష్ గుర్రం దేవేందర్ జిల్లా కమిటీ సభ్యులు ఆత్మకూరు శ్రీకాంత్ చింతల రజనీకాంత్ సంఘం ప్రీతి ఆకుదారి రమేష్ గడప శేఖర్ కుంజాం బుదారం లతోపాటు 50 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఊరూరా చెప్పండి!

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమాలు వివిధ డిపార్ట్మెంట్ ల సమన్వయంతో సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్ లతో విడియో కన్ఫరెన్స్ నిర్వహించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ అధికారులు ,ఆర్టీసీ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ లో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మరణిస్తున్నారని దానిని పూర్తిగా తగ్గించడానికి అందరూ కలిసి పని చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ప్రధానంగా అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ విశ్రాంతి లేకుండా డ్రైవింగ్ నడపడం లాంటి కారణాలవల్ల 80 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ట్రాఫిక్ నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాం. రోడ్డు నిబంధన ఉల్లంఘించిన వారిపై లైసెన్సులు రద్దు చేస్తున్నాం. అలాగే చేస్తే జైలు శిక్ష విధించబడుతుందనీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 7 వ తేది రోడ్డు భద్రత పై జాతీయ మాసోత్సవాల్లో భాగంగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ సమావేశంలో చర్చిస్తామన్నారు. రహదారి భద్రతా పై జిల్లా స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాల పై దిశా నిర్దేశం చేశారు. జిల్లాల్లో అవగాహన సదస్సులు ,



సెమినార్లు , వర్క్ షాప్ లు నిర్వహించాలి ,పాఠశాల లు ,కాలేజీలు ,గురుకుల విద్యా సంస్థలు ,వృత్తి శిక్షణ సంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి భద్రతా నిబంధనల పై ప్రచార రథాలు,పోస్టర్ క్యాంపెయిన్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు నివారించడానికి ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించడం, ప్రమాద ప్రదేశాలను గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ,ముఖ్య రహదారుల్లో రహదారి నిబంధనల పర్యవేక్షణ చేయాలన్నారు. అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం , మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారిపై ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు, హెల్మెట్ , సీట్ బెల్ట్ ల వినియోగం కఠిన నియమాలు అమలు చేయాలన్నారు.

# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆర్థికసాయం

**గవాక్షం, రాయపర్తి :**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారానికి చెందిన గాడిపెల్లి సారయ్య అనారోగ్యంతో చికిత్సపొందుతుండగా, ఆ కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రూ. 10వేలు ఆర్థిక సాయం అందించారు. ఆ మొత్తాన్ని తన అనుచరులతో బాధిత కుటుంబానికి పంపించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు, లిగాడిపెల్లి రాములు, గాడిపెల్లి యాకయ్య, చిర్ర దర్గయ్య, గాడిపెల్లి ఆనంద్, గాడిపెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుకు భరోసా!

మొదటిపేజీ తరువాయి..

రూ. 12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ. 12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ. 12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

RNI No. TELTEL/2023/85185

తెలంగాణ గవాక్షం
సమస్త సమాచార వీక్షణం
సాయంకాలం దినపత్రిక
Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com

## రాయపర్తిలో డాక్టర్ రాజేందర్‌రెడ్డి బర్త్‌డే



**గవాక్షం, రాయపర్తి:**
మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విద్య వైద్యం సామాజిక అంశాలుగా,దశాబ్దాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ తో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి కుటుంబం,ఎన్నో దశాబ్దలుగా నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు.వారు ఏ రాజకీయ జెండా లేనప్పుడే ప్రజాసేవే ఏజెండగా విద్యా,వైద్యం సామాజిక అంశాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన వారి జీవితం ఆదర్శప్రాయమని అన్నారు.దేవుడు ఝాన్సీరాజేందర్ రెడ్డి దంపతులకు సేవలను మరింత విస్తరించేలా ఆయురారోగ్యాలు,శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమా చార్యులు, రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, జిల్లా మహిళా నాయకురాలు కాంచనపల్లి వనజారాణి, పెండ్లి మహేందర్ రెడ్డి, ఎండి ఉస్మాన్, గబ్బెట బాబు, చిర్ర మల్లయ్య,కందికట్ల రాజయ్య, రామా నాయక్, గోపాల్, పిరని ప్రవీణ్, కందుకూరి కృష్ణ, చిర్ర శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు అమలు చేయాలి

**బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు**

**గవాక్షం, నర్సంపేట ప్రతినిధి :**
ఉద్యోగ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన హామీలను అమలు చేయాలని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్ అన్నారు. ఈరోజు నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంగన్వాడీలకు, ఆశలకు 18 వేల రూపాయల వేతనం ఇస్తామని, కాంట్రాక్టు వ్యవస్థ ను రద్దుచేసి రెగ్యులర్ చేస్తామని, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు భృతి ఇస్తామని మున్సిపల్ కార్మికులకు 21 వేల వేతనం చెల్లిస్తామని ఇలా అనేక హామీలు ఇచ్చి సంవత్సర కాలం గడిచిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు రాష్ట్రంలో



కార్మికులు పోరుబాట పట్టారని ఇప్పటికే సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు 28 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నారని, గ్రామపంచాయతీ కార్మికులు రేపటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయబోతున్నారని భవిష్యత్తులో వచ్చే బడ్జెట్ సమావేశాలలో హామీల అమలు అయ్యే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, కార్మికులను ఏకం చేసి రంగాల వారీగా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తమ హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేయడానికి హైదరాబాదుకు వెళ్లి శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి వెళితే లాటి చార్జి అక్రమ అరెస్టుల కు పాల్పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో %దీ=ఖ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, ఆశాల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, నాయకులు గుండెబోయిన కొమురయ్య, ఆశాల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల,,అంగన్వాడీ రాష్ట్ర నాయకులు రామ తార, విమల శిరీష ,రాధ ,యూనియన్ రాష్ట్ర నాయకులు నాయిని వేణు, పెరమండ్ల రవి, డివిజన్ నాయకులు తరిగొప్పుల రణధీష్ తదితరులు పాల్గొన్నారు.



## హమాలీ రేట్ల జీవో విడుదల చేయాలి

**సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్**

**గవాక్షం, తొర్రూరు :**
పెరిగిన సివిల్ సప్లై హమాలీ రేట్లు జీవోను వెంటనే విడుదల చేయాలి సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ సివిల్ సప్లై గోడౌన్ కార్మికులు చేస్తున్న నాలుగవ రోజు నిర్వాదిక సమ్మె కార్మికులకు మద్దతు ఇచ్చామని గత సంవత్సరం 2024 జరిగిన ఒప్పందం సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్లు జీవోను వెంటనే విడుదల చేయాలని , ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచుటకు అంగీకరించి జీవోను విడుదల చేసి ప్రతి సంవత్సరానికి ఒకసారి రేట్లు సవరణ చేస్తూ మరియు పౌరసరాపర శాఖ చిత్తశుద్ధితో హమాలీ రేట్లు పెంచడం జరుగుతుంది. ఒక ఒప్పందం ప్రకారం 1-1- 2024 నుండి కొత్త రేట్లు పరిష్కరించాలి . పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మహమాలిరేకులు కిందకు 26 నుంచి 35 రూపాయలు పెంచాలి 350కిలో బెల్స్ ఎగుమతి దిగుమతికి రూపాయలు 200లకు పెంచాలి దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీట్ కు 800 నుంచి 1200 రూపాయలకు పెంచాలి. టీఎస్ సౌకర్యం కల్పించాలి. హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి బోనస్ 6500 నుండి 10000 రూపాయలకు పెంచి చెల్లించాలి? రిటైర్ అయిన హమాలీ కార్మికులకు ప్రైవేట్ ఫండ్ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి హమాలీ హక్కులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా నియమించాలి యూనిఫామ్ కుట్టుకూలీ 1300 నుంచి 2000 రూపాయాలకు పెంచాలి గోదాంలో కార్మికుల అవసరాలను బట్టి కార్మికులకు నియమించే అధికారం కల్పించాలన్నారు. కార్యక్రమంలో పల్లె సైదులు, ప్రభాకరు, బిక్షం, లింగయ్య, కుమారు, వెంకన్న, జానీ పాల్గొన్నారు.

# డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి పెంపు ఘనత ఏఐటీయూసీదే

- కార్మికుల సొంతింటి కల నెరవేర్చే దిశగా చర్చిస్తున్నాం
- సింగరేణిలో నూతన గనులు రావలసిన అవసరం ఉంది
- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

**గవాక్షం, భూపాలపల్లి :**
కార్మికుల సొంతింటి కల 10 లక్షల వడ్డీ లేని రుణాల కోసం యాజమాన్యంతో చర్చించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు.శనివారం కేటీకే -1గనిలో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సదయ్య అధ్యక్షతన గేట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి కొరిమి.రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణిలో నూతన గనులు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని, ఈ విషయంపై యాజమాన్యంతో చర్చించడం జరిగిందని త్వరలోనే నూతన గనుల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే గుర్తింపు సంఘంగా గెలిచిన అనతి కాలంలోనే పలు



డిమాండ్లను సాధించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి 40 సంవత్సరాల వయసుకు పెంచడం పెంచడం జరిగిందని వివరించారు. అలాగే టెక్నీషియన్లకు, మైనింగ్ సూపర్వైజర్లకు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వడం, గతంలో మైనింగ్ సర్టిఫికెట్ ఆలస్యం కావడం వల్ల ఉద్యోగాలు పోయిన జేఎంఈటి లకు తిరిగి ఉద్యోగాలు ఇప్పించడం ఏఐటీయూసీ కూడా ఘనతే అని తెలిపారు. అంతేకాకుండా గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా 20 లక్షల వడ్డీ లేని రుణం,సొంత కోసం ఇంటి స్థలం,పెర్క్ మీద ఇన్కమ్ టాక్స్ రీంబర్స్మెంట్, టెక్నీషియన్లకు హెల్పర్లను ఇవ్వడం కోసం యాజమాన్యం దృష్టికి తీసుకుపోవడం జరిగిందని, దానికి యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని తెలిపారు.మెడికల్ కాలేజీలో కార్మికుల పిల్లలకు ప్రత్యేక కోటా, రిటైర్మెంట్ అయిన కార్మికులకు అలాగే వివిధ ఏరియాలో పనిచేస్తూ ఒకచోట ఇల్లు ఉన్న కార్మికులకు కూడా ఏరియా వారికి ఆ ఏరియాలోనే మందులు పంపిణీ చేసే విధంగా యాజమాన్యంతో మాట్లాడడం జరిగిందన్నారు. గైర్హాజరు వల్ల ఉద్యోగం కోల్పోయిన కార్మికులకు వన్ టైం సెటిల్మెంట్ కింద ఒకేసారి ఉద్యోగాలు ఇప్పించేలా యూనియన్ మేనేజ్మెంట్ తో మాట్లాడడం జరిగిందని అన్నారు. మారుపేర్ల విషయంలో కూడా యాజమాన్యంతో చర్చించిందని ఈ విషయంపై యాజమాన్యం సానుకూలంగా స్పందించి తర్వాత స్ట్రక్చర్ కమిటీ మీటింగ్లో మాట్లాడదాం అని చెప్పడం జరిగిందని,గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తప్పకుండా నెరవేరుస్తుందని, యూనియన్ చేసే పోరాటాలకు వివిధ కార్యక్రమాలకు ఆర్థిక అందించాలని కోరారు.భవిష్యత్తులో కూడా ఇదే సహకారం కార్మికులు యూనియన్‌కి అందించి అండగా ఉండాలని ప్రతినిత్యం కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి.శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్ ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, బ్రాంచ్ ఆర్గనైజ్ సెక్రటరీ గుడేటి ఐలయ్య, రాజయ్య, భైరవేణి కొమురయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ హైమద్ ఖాన్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్‌లు, నరేష్, సంతోష్, పాల్గొన్నారు.



## చెర్లపాలెం స్కూల్‌లో డాక్టర్ రాజేందర్‌రెడ్డి బర్త్‌డే వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**గవాక్షం, తొర్రూరు :**
మండలంలోని చెర్లపాలెం గ్రామంలో డా.హనుమాండ్ల రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని చెర్లపాలెం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, హనుమాన్ల ఝాన్సీ, డా. రాజేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. పాఠశాలలో విద్యా రంగంలో ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి వారికి నగదు బహుమతులు అందించారు. ఈ ప్రోత్సాహం విద్యార్థుల్లో మరింత ఆసక్తిని మరియు పట్టుదలను పెంచేలా మారింది.ఈ సందర్భంగా డా.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్య ప్రాధాన్యతను అవగాహన చేస్తూ, విద్యార్థుల అభ్యున్నతి కోసం ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలను నిర్వహించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తమ పూర్తి సహాయాన్ని అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. చెర్లపాలెం పాఠశాల విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తన మామగారైన హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తులందరూ విద్యకు ప్రాముఖ్యత ఇవ్వాలని, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో విద్యకు మించి మరో సాధనం లేదని గుర్తు చేశారు. పాఠశాల విద్యా ర్థులు తాము సాధించిన విజయాలను కుటుంబ సభ్యుల, గ్రామస్థుల సమక్షంలో ప్రదర్శించారు. విద్యార్థులకు బహుమతుల రూపంలో డా.రాజేందర్ రెడ్డి వారికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. గ్రామ పెద్దలు, గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. గ్రామంలో విద్యకు ప్రాధాన్యతనిచ్చే ఒక శుభ ప్రారంభంగా నిలిచింది.ో అమెరికాలో వృత్తిరీత్యా వైద్యాన్ని అందిస్తున్నప్పటికీ తన సొంత గ్రామంలో డా. రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని జరుపుకోవడం గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## కమ్యూనిటీ హాల్ బిల్డింగును పరిశీలించిన రామానంద్

**గవాక్షం, నర్సంపేట ప్రతినిధి :**
నర్సంపేట పట్టణానికి చెందిన వల్లభ్ నగర్ ఎస్సీ కాలనీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల శిధిలా వ్యవస్థకు చేరుకున్న కమ్యూనిటీ బిల్డింగ్ ను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారి సూచన మేరకు కమ్యూనిటీ హాల్ బిల్డింగును పరిశీలించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ ఈరోజు మూడో వార్డులోని ఎస్సీ కాలనీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో శిథిలమైన కమ్యూనిటీ బిల్డింగ్ పట్టణ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. కమ్యూనిటీ బిల్డింగ్ ప్లాస్టిక్, కాంపౌండ్, టాయిలెట్స్, కరెంట్ కు, దాదాపు 15 లక్షల అంచనాతో ఎస్టిమేషన్ వేయించడం జరిగిందని. మిషన్ భగీరథ వల్ల వార్డులో పాడైన రోడ్లను వెంటనే నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఏఈ గారితో ఫోన్లో మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు. ఎస్సీ కాలనీలో పాడైన రెండు బోరింగ్ పంపులను రిపేర్ చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని వారు మాట్లాడుతూ అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీరం భరత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, బీరం భాస్కర్ రెడ్డి, మంచినీళ్ల నాగరాజు, అంగోతు బాలు, మంచినీళ్ల కృష్ణమూర్తి, సముద్రాల సదానందం, నాళ్ళం రవికిషన్, తాడబోయిన ప్రశాంత్, గోనెల భాస్కర్, కోమాండ్ల మధు, తప్పేట్ల రాము, సముద్రాల శ్రీనివాస్, వడ్నాల అరవింద్, పాల్గొన్నారు.

# మహమ్మద్ యాకూబ్ మరణం తీరనిలోటు

**గవాక్షం, నర్సంపేట ప్రతినిధి :**
నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో కష్టజీవుల రాజ్యం తెచ్చేందుకు కడవరకు పోరాడుతామని అదే అమరులకు ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు అనారోగ్యంతో అమరులైన దుగ్గొండి మండలంలోని రేబల్లే గ్రామానికి చెందిన కామ్రేడ్ మహమ్మద్ యాకూబ్ మృత దేహాన్ని సందర్శించి ఎంసిపిఐ(యు) జిల్లా డివిజన్ మండల నాయకత్వం పార్టీ ఎర్రజెండా కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరుడు కామ్రేడ్ మహమ్మద్ యాకూబ్ ఎర్ర జెండా పట్టుకుని మద్దికాయల ఓంకార్ గారి అడుగుజాడల్లో నీతిగా నిజాయితీగా నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసిన గొప్ప కార్యకర్త అని నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీ విధానాలను తూచా తప్పకుండా అమలు చేసి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన త్యాగధనుడని అనేక ఆటుపోట్లు ఎదురైన తొలి శ్వాస విడిచే వరకు ఆశయ సాధన కోసం నిలబడిన కామ్రేడ్ అని కష్ట కాలంలో పార్టీని కాపాడడం కోసం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని నిలబడిన కామ్రేడ్ యాకూబ్ మరణం పార్టీకి రేబల్లె



ప్రజలకు తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. అమరజీవి కామ్రేడ్ యాకుబ్ ఆశయ సాధనకు కార్యకర్తలు ప్రతిన బూని మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్ డివిజన్ నాయకులు బుడిమే సురేందర్ పెరబోయిన ఐలోని మాజీ సర్పంచులు ఎండి హుస్సేన్ గీసపాక కొమురయ్య తదితరులతో పాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజనతండా జోలికొస్తే తరిమికొడతాం

**ఎన్‌టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రామన్న**

**గవాక్షం, నర్సంపేట ప్రతినిధి :**
వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలంలోని పత్తి నాయక్ తండ గ్రామపంచాయతీలో గిరిజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు రామన్న నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో లంబాడి గిరిజన ప్రజలు క్రియాశీల పాత్ర పోషించడం జరిగింది. నర్సంపేట నియోజకవర్గంలో 40,000వేలపై బడి లంబాడి ఓట్లు దండుకొని లంబాడీలకే ద్రోహం తలపెడుతున్న స్థానిక ప్రజాప్రతినిధులారా ఖబర్దార్.. లంబాడి ప్రజల ఓట్లతో రెండు సార్లు శాసనసభకు ఎన్నికై పాము తన పిల్లలకు మింగినట్టు మా లంబాడీ ఓట్లు దండుకొని మా మీదే కక్షపూరితమైన కుట్ర



పన్న డం నీకు తగునా..? ఇప్పటికైనా మీ వైఖరి మార్చుకోకుంటే మీకు ఏలంబాడీతండాల్లో రానివ్వకుండా తరిమి తరిమి కొడతామని మీకు రాజకీయ సమాధిని చేసామని వారు హెచ్చరించారు.

Printed, Published and Owned by Gudimella Ramesh, Printed at Jantha Book Bindings, H.No: 6-8-132, Sagaraveedi, Hanamkonda, Chowrasta, Warangal District - 506001, Telangana State, Published at Flat No 201, Sita Rama Yashoda Nilayam, Pochammakunta, Hanamkonda - 506001, Warangal District, Telangana State. Editor : Gudimella Ramarao, RNI No: TELTEL/2023/85185, Cell: 8686666222, Email: gawaksham@gmail.com

RNI No. TELTEL/2023/85185
తెలంగాణ గవాక్షం
సమస్త సమాచార వీక్షణం
సాయంకాలం దినపత్రిక
Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com

# 14న మదర్సా వార్షికోత్సవం

**గవాక్షం, మక్తల్ ప్రతినిధి :**

వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని మదర్స ఇమాదుల్ ఉలుమ్ అరబ్బీ పాఠశాల 24వ వార్షికోత్సవం ఈ నెల 14న మంగలవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ ఆఫీస్ జియావూర్ రహమాన్ హెడ్మాస్టర్ ఆఫీస్ రఫీయొద్దీన్ తెలిపారు. శనివారం పాఠశాలలో వార్షికోత్సవ వానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. పాఠశాలలో దివ్య ఖురాన్ పఠనం పూర్తి చేసిన విద్యార్థులకు సన్మానం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ ప్రవక్త దివ్య సూక్తులను తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల అరబిక్ స్కూల్స్ అధ్యక్షులు మౌలానా జమాలుర్ రెహమాన్ తో పాటు ప్రముఖ మౌలానాలు, ప్రసంగీకులు దైవ సందేశం ఇస్తారని తెలిపారు. ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రహమతుల్లా, మౌలానాలు ముక్తార్, ఖాజా, మాలిక్, సల్మాన్, విద్యార్థులు పాల్గొన్నారు.





# దేశాయి ప్రకాష్‌రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం

**గవాక్షం, మక్తల్ ప్రతినిధి :**

వనపర్తి జిల్లా అమరచింత మండల పరిధి పామిరెడ్డి పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అంగన్ వాడి పూర్వ ప్రాథమిక పాఠశాల చిన్నారులకు దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ సీనియర్ న్యాయవాది దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా అక్షరాభ్యాసం చేయించడం జరిగింది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి తరపున చాక్లెట్లు నోటు పుస్తకాలు ఎగ్జామ్స్ పాడ్స్ పలకలు కంపాస్ బాక్స్ స్టేషనరీ అందించడం జరిగింది అంగన్ వాడి చిన్నారులకు చాక్లెట్లు పలకలు అందజేసి అక్షరాభ్యాసం చేయించడం జరిగింది ఈ సందర్భంగా దేశాయి ప్రకాశ్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుంచి ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉన్నప్పుడే లక్ష్యాన్ని చేరుకుంటారని విద్యతో ప్రపంచాన్ని జయించవచ్చు అని చదువుతో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు చిన్నప్పటినుంచి కష్టపడి విద్యనభ్యసిసై ఉన్నత శిఖరాలు చేరుకుంటారని మీరు కన్న కలలు సాకారం అవుతాయని అన్నారు దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని సేవలో ముందుంటామని అన్నారు. కార్యక్రమంలో పామ్ రెడ్డి పల్లి నాయకులు మార్క్ వెంకటన్న వెంకట్ రెడ్డి ఉపాధ్యాయులు రాకేష్ మానస లావణ్య అంగన్ వాడి టీచర్ జగదాంబ చెన్నమ్మ చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సేవా దృక్పథంతో న్యాయ సేవలు అందించాలి

**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిర**

**గవాక్షం, మహబూబ్‌నగర్:**




క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, అవమానాలు ఎదురైన చిత్తశుద్ధితో సేవా దృక్పథంతో న్యాయ సేవలు అందించేందుకు తమ వంతు బాధ్యతగా పనిచేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి ఇందిర అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి బి పాపిరెడ్డి సూచనల మేరకు జిల్లా కోర్టు ఆవరణలోని సమావేశ మందిరంలో బాలల హక్కులు, చట్టాల అమలు, రక్షణ, సంరక్షణ వంటి అంశాలపై చైల్డ్ ఫ్రెండ్లీ కమిటీ సభ్యులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు బాల్యవివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల చట్టాలు వంటి అంశాలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్నేహపూర్వకమైన బాలల న్యాయ సేవల పథకం-2024 ప్రకారం బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా గాలి పటాలను ఎదిరించేందుకు మాంజా వాడకుండా దారాలతోనే ఎదిరించేలా ప్రతి ఒక్కరు అవగాహన కల్పించాలని సూచించారు. గాలిపటాల ను ఎదిరించేందుకు మాంజా వాడటం ద్వారా ఏదైనా ప్రమాదాలు జరిగితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బాలసదన్, శిశు గృహ, స్టేట్ హోమ్ లను కమిటీ సభ్యుల తో పాటు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిరా సందర్శించారు. కార్యక్రమంలో డిసిపిఓ నర్మదా, జేజేబి మెంబర్ గ్రేస్, ప్యానల్ అడ్వకేట్లు పారా లీగల్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన శాఖను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

**షెడ్యూల్డ్ ట్రైబ్స్ జేఏసీ ఆరోపణ**

**గవాక్షం, హైదరాబాద్ :**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో గిరిజన సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, గిరిజన సంక్షేమ శాఖకు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన విధులను విడుదల చేయ కుండా కాలయాపన చేస్తూ గిరిజనులను మోసం చేస్తోందని షెడ్యూల్డ్ ట్రైబ్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో గిరిజన సంఘాలు ఆరోపించాయి. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్,ఆర్ శ్రీరాం నాయక్. తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, సహాయ కార్యదర్శి స్వరూప భాయి. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎం. రాంబాల్ నాయక్, తెలంగాణ ఆదివాసి ఎరుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, ప్రధాన కార్యదర్శి కుతాడి రవికుమార్. ఆదివాసి తోటి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆత్రం యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రంలో 32 ఆదివాసీ గిరిజన తెగల సంక్షేమం, అభివృద్ధి, రక్షణ చట్టాల అమలు, విధివిధానాల రూపకల్పన, షెడ్యూల్ ప్రాంత హక్కులను కాపాడాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన గిరిజన సంక్షేమ శాఖలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే చర్యలు చేపట్టిందని ఆరోపించారు. ఉన్నత లక్ష్యాల కోసం ఏర్పాటు చేసిన గిరిజన సంక్షేమ శాఖ గతకొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తూ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమ శాఖను గత ప్రభుత్వం నీరుకార్చగా ఈ ప్రభుత్వం సైతం అదే వైఖరిని కొనసాగిస్తున్నదని ఆరోపించారు. ఇటువంటి పరిణామం గిరిజనులు, గిరిజన సంఘాలకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని అన్నారు. సంస్థలో ఉన్నత అధికారులు మొదలు సాధారణ ఉద్యోగుల వరకు అలసత్వం, అవినీతి పెరిగి పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో గిరిజన సంక్షేమానికి నిధులు కేటాయించిన నిధులను విడుదల చేయడంలో తీవ్ర అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో గిరిజనుల సంక్షేమం కొరకు ఖర్చు చేసిన బిల్లులను వేంమెందుకు చెల్లించాలనే ఉద్దేశంతోనే బిల్లులను చెల్లించడం లేదని ఆరోపించారు.గత ప్రభుత్వ ఖర్చుల బిల్లులను విడుదల చేయకుండా పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయినా ఇంతవరకు పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడం వలనా గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి పై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థలో అన్ని విభాగాల్లో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉన్నదని, ఉన్న కొంత మందిలో కూడా డిప్యూటేషన్ పై కొనసాగుతున్నారని అన్నారు. గిరిజన కమిషనర్ ను ప్రత్యేకంగా నియమించకుండా గిరిజన ముఖ్య కార్యదర్శినే ఇన్చార్జిగా కొనసాగిస్తున్నదన్నారు. ఇంతవరకు గిరిజన శాఖకు మంత్రిని ఏర్పాటు చేయకుండా గిరిజనులను అవమాన పరుస్తున్నదని విమర్శించారు. గిరిజన మంత్రి,గిరిజన ఎమ్మెల్యేలతో రాజ్యాంగబద్ధంగా ఏర్పడాల్సిన ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ను ఇంతవరకు ఏర్పాటు చేయలేదన్నారు.గత ప్రభుత్వంలో ట్రైకార్ సంస్థ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రుణాలు మంజూరైన వేలాదిమంది గిరిజన లబ్ధిదారులు రుణాలు ఎప్పుడిస్తారని ఎదురుచూస్తున్నారన్నారు. 2018 -21 వరకు పెండింగ్ లో ఉన్న 219 కోట్ల రుణాలను లబ్ధిదారులకు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని అన్నారు.రుణాలను క్లియర్ చేసేందుకు చెక్కులను సిద్ధం చేసి ఆరు నెలలు గడుస్తున్నా విడుదల చేయకుండా ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క కాలయాపన చేస్తుందని ఆరోపించారు. మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఐటిడిఏ లో అవినీతి అక్రమాలు తీవ్రస్థాయిలో జరిగాయని జీఎస్టీ పేరుతో 100 కోట్ల అవినీతికి అధికారులు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వారి మేనిఫెస్టో చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు 16 రకాల వాగ్దానాలను ఇచ్చింది. కానీ వాటిలో ఏ ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చకుండా గిరిజనులను మోసం చేస్తుందని అన్నారు. గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో నాసిరకమైన భోజనాలు తిని ఫుడ్ పాయిజన్ వలనా గిరిజన బిడ్డలు పిట్టల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, అవినీతి, అలసత్వం వల్లనే గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు మృత్యువాత పడుతున్నారని అన్నారు. గిరిజన విద్యార్థులకు సంఖ్యకు అనుగుణంగా వసతులు కల్పించడం లేదని, సరిపడా బాత్రూములు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ఏడాదికాలంగా పెండింగ్లో ఉన్న డైట్ చార్జీలు, స్కాలర్ షిప్ లను విడుదల చేయకుండా డైట్ చార్జీలు పెంచామనే పేరుతో గురుకుల పర్యటనలు చేస్తూ హడావిడి చేస్తున్నదన్నారు. గత ఏడాదిన్నర కాలంగా పెండింగ్ లో ఉన్న 175 కోట్ల బెస్ట్ అవైలబుల్స్ పథకం నిధులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణం స్పందించి బలహీన పడుతున్న గిరిజన సంక్షేమ శాఖ బలోపేతానికి చర్యలు తీసుకోవాలి. తక్షణం గిరిజన శాఖకు మంత్రిని నియమించాలని.,ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసి, గిరిజన సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ట్రైకార్ సంస్థకు ఇవ్వాల్సిన 219 కోట్ల రూపాయలను తక్షణం విడుదల చేయాలని లేకపోతే షెడ్యూల్డ్ ట్రైబ్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

# బీసీల రిజర్వేషన్ పేరిట కొత్త డ్రామా ఏంటీ?

**కాంగ్రెస్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల**

**గవాక్షం, కరీంనగర్ ప్రతినిధి:**



అధికారంలో ఉండగా ఎవరికి చెప్పా పెట్టకుండా స్థానిక సంస్థల్లో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ ను 23 శాతానికి తగ్గించి బీసీలను మోసం చేసినమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎమ్మెల్సీ కవిత పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావ్ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీసీలకు అన్యాయం చేసినందుకు కెసిఆర్ ఫామ్ హౌస్ ముందు కవిత దీక్ష చేయాలని సూచించారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ లో వారి కుటుంబం మధ్య ఉన్న కాంపిటీషన్ ను తట్టుకునేందుకే ఎమ్మెల్సీ కవిత బీసీల రిజర్వేషన్ పేరిట కొత్త డ్రామాలు ప్రారంభించిందని మండిపడ్డారు. కడుపులో బీసీలపై కోపం పెట్టుకొని బయటకు పోరాటం చేస్తున్నానని ప్రగల్బాలు పలుకు తున్నదని ఆరోపించారు. బీసీలపై ప్రేమ ఉంటే గత పది ఏళ్ల కాలంలో వారి రిజర్వేషన్ 42% పెంచాలని ఎందుకు ప్రశ్నించలేదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారం కోల్పోవడంతో మరో మాట మాట్లాడడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. 10 ఏండ్ల కాలంలో బీసీలకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో న్యాయం చేయలేదని, అన్ని ఎన్నికల్లోనూ వారిని మోసం చేశారని మండిపడ్డారు. బీసీలకు సరిగా టికెట్లు కేటాయించేందుకు నాడు కవిత ఎందుకు కృషి చేయలేకపోయిందని ప్రశ్నించారు. బీసీలను అన్ని రంగాల్లో అనగదొక్కింది బీఆర్ఎస్ పార్టీయేనని, కాంగ్రెస్ ప్రభుత్వం పై విషయం చిమ్మడం సరైంది కాదని హితవు పలికారు. కెసిఆర్ కుటుంబంలోనే ఎప్పుడు పదవులు ఉండాలనే ఆలోచన ఉంటుందని, కానీ బీసీ బీఆర్ఎస్ నేతలను ఎంతో మందిని అనగదొక్కారని మండిపడ్డారు. నిజామాబాద్ లో బీసీ ఎంపీ అభ్యర్థి అరవింద్ చేతిలో ఓడిపోయిన కవితకు ఆరు నెలలోపే ఎమ్మెల్సీ ఉద్యోగం అందించిన ఘనత కెసిఆర్ దని పేర్కొన్నారు. అదే బీసీ నేతలకు అన్యాయం జరిగితే మాత్రం దగ్గరికి తీసిన దాఖలాలు లేని లేవని ధ్వజమెత్తారు. బీసీల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోని సాధ్యమవుతుందని, స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు అందాల్సిన రిజర్వేషన్లు కల్పించేందుకే కులగణన సర్వే చేపట్టిందని గుర్తు చేశారు. ఆ కుల గణన సర్వేలో కూడా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పాల్గొనకపోవడం దారుణమని మండిపడ్డారు. దీన్నిబట్టి చూస్తే బీసీ రిజర్వేషన్లకు వారు వ్యతిరేకమని అర్థమవుతున్నదని పేర్కొన్నారు. పైకి మాత్రం బీసీలపై కపట ప్రేమ ఒలకబోస్తున్నారని రాజేందర్ రావు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను 50% కంటే ఎక్కువగా పెంచి తీరుతామని స్పష్టం చేశారని, అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సమగ్ర కులగనన సర్వే చేపట్టిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని వేషాలు వేసినా ప్రజలు ప్రస్తుతం నమ్మే స్థితిలో లేరని రాజేందర్ రావు తెలిపారు.




# గురుకులాల ఆత్మహత్యలు అన్ని ప్రభుత్వ హత్యలే

**ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్**

**గవాక్షం, మహబూబ్‌నగర్ :**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాలమూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గురుకులాలు విద్యార్థుల చావుకేకలతోటి మార్మోగుతున్నాయి. చదువులు పూర్తి చేసుకొని పట్టాలతోటి రావాల్సిన విద్యార్థులు పోస్టుమార్టం అవుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే సుమారుగా గురుకులాల్లో 49 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారని గురుకులంలోని విద్యార్థులకు భద్రత కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రాష్ట్రంలో వున్న కొన్ని గురుకులాల్లో విద్యార్థులు పాము కాటుకు బలయ్యారని మరికొంతమంది ఫుడ్ పాయిజన్ నేపంతో మరణించారని ఇంకొంతమంది అధికారుల వేధింపుల వల్ల ఆత్మహత్యలకు పాల్పడ్డారని లాంటి సంఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం గురుకులాల పైన ఎలాంటి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం లేదని విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని గురుకులంలోనే విద్యార్థుల ఆత్మహత్య ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేయడం జరుగింది. రాష్ట్రంలో 25 రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగకపోగ, పరీక్షలు దగ్గరికి వస్తున్న సందర్భంలో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు.ఇంత జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం దురదృష్టకరం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ, జిల్లా కేల్ కన్వీనర్ ఒమేష్, వినయ్, శివ, శ్రీకాంత్, బంటి, నితిన్, గణేష్, బాలకృష్ణ, అరవింద్, చరణ్, పవన్, విష్ణు, గణేష్, జ్ఞానేశ్వర్, గౌతమ్ ఇంకా పాల్గొన్నారు.

# దార్శనీకతకు నిలువెత్తు రూపం డాక్టర్ ప్రసన్న హరికృష్ణ

**పుట్టినరోజు కానుకగా విద్యార్థులకు 7లక్షల మెటీరియల్ పంపిణీ**

**గవాక్షం, కరీంనగర్ ప్రతినిధి:**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ పమేలా సత్పతిని శనివారం డా.ప్రసన్న హరికృష్ణ సతీసమేతంగా కలిసారు. కలెక్టర్‌కు పూల మొక్క ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జనవరి 5న తన జన్మదినం సందర్భంగా కరీంనగర్ జిల్లాలోని 16 మండలాల పరిధిలో ఉన్న 180 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్స్,కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థులకు ఏడు లక్షల ఐదు వేల విలువ చేసే ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్, జామెట్రీ బాక్స్,స్టేషనరీ, బాలికలకు శానిటరీ ప్యాడ్స్ అందించాలనే ఉద్దేశంతో వాటిని కలెక్టర్‌కు అందజేసినట్లు తెలిపారు.కలెక్టర్ ఆద్వర్యంలో సోమవారం నుండి అన్ని స్కూళ్లకు అందజేయనున్నట్లుగా డా.ప్రసన్న హరిక్రిష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని 15 మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకులంలోని విద్యార్థినులకు (ఒక్కో గురుకులానికి 200 ప్యాడ్లు) శానిటరీ ప్యాడ్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విన్నర్స్ పబ్లికేషన్స్ తరఫున గత 8 సంవత్సరాల నుండి ప్రతీ సంవత్సరం తన జన్మదినం అయిన జనవరి 5న వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యాన్ని వివరించారు.